www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 డిసెంబర్ 2025
5
కాకినాడ

ఆదిత్య ప్రొఫెసర్ కార్తీక్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇసిఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.కార్తీక్ అసోంలోని సిల్చార్ ఎన్ఐటి నుంచి డాక్టరేట్ సాధించినట్టు యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ ఎంబి.శ్రీనివాస్. ప్రో వైస్ ఛాన్సలర్. డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ రవి తంగజన్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీదేవి అభినందనలు తెలిపారు.

ఎన్.కార్తీక్

నిబంధనలతో మద్దతు ధర గగనం

- తుపానులతో నష్టపోతున్న రైతన్నలు
- తేమ శాతం నిబంధనతో అవస్థలు
- ఆరబెట్టుకునేందుకు అష్టకష్టాలు
- చివరకు దళారులకే ధాన్యం అమ్మకాలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

అన్నదాతలను కష్టాలు వీడడం లేదు. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో ప్రతికూల పరిస్థితులు వెరసి ఏటా నష్టపోతూనే ఉన్నారు. ప్రభుత్వం పలు నిబంధనలను విధించడం వల్ల ధాన్యం సేకరణ కార్యక్రమం నత్తనడకన సాగుతోంది. ప్రజా ప్రతినిధులు ధాన్యం కొనుగోలుపై చేస్తున్న ప్రకటనలకు క్షేత్రస్థాయిలో సేకరణకు పొంతన లేకుండా పోతోంది. దీంతో రైతన్నలు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తూ ఒక్కో బస్తా దగ్గర రూ.277 నుంచి రూ.477 వరకూ కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. 17 శాతం తేమ నిబంధనతో పాటు ప్రధానంగా కొనుగోలులో నెలకొన్న క్షేత్రస్థాయి అననుకూల పరిస్థితుల వల్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని విక్రయించ లేకపోతున్నారు. ఈ పంటలో నమోదు కాకపోవడంతో అనేకమంది తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సి వస్తోంది. వాస్తవ సాగుదారులుగా ఉన్న కౌలు రైతులకు ఈ నిబంధనలు మరింత అడ్డంకిగా మారాయి.

దిగజారిన దిగుబడులు

ఈ ఏడాది జిల్లాలో 2.35 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇప్పటి వరకూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ సుమారు 60 శాతం వరకు యంత్రాల ద్వారా కోతలు పూర్తయ్యాయి. జిల్లావ్యాప్తంగా సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగిబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 80 శాతం మంది రైతులు సన్నాలు రకాన్ని సాగు చేశారు. ఆశాజనకంగా దిగుబడి వస్తుందనే ఆశతో అనేకమంది ఎకరాకు రూ.30 వేల వరకూ అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టారు. తీరా పంట చేతి కింద దశలో మొంథా తుపాను ముంచెత్తి నిండా నష్టాన్ని మిగిల్చింది. ఇప్పుడు గత మూడు రోజుల నుంచి దిత్వా తుపాను ప్రభావం వల్ల వర్షాలు కురుస్తున్నాయి. సరాసరి ఎకరాకు 30 బస్తాలు దిగుబడి రావాల్సి ఉంది. మొన్న తుపాను వల్ల సుమారు 60 వేల ఎకరాల్లో పంటలను రైతులు కోల్పోయారు. మిగిలిన రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. దిగుబడిపై పెద్ద ప్రభావం పడింది. ఎకరాకు 20 నుంచి 25 బస్తాలు మాత్రమే ప్రస్తుతం దిగుబడి వస్తుంది.

కరప మండలం ఉప్పలంకలో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

అదనపు భారం

వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడంతో రైతులు యంత్రాల సాయంతో వరి కోత పనులను పూర్తి చేస్తున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న యంత్రాల యజమానులు అమాంతం ధరలను పెంచేశారు. గతేడాది గంటకు రూ.2 వేలు ఉండేది. ఈ సంవత్సరం రూ.3,500 పెంచేశారు. 15 నుంచి 20 నిమిషాల వ్యవధిలోనే ఎకరా కోత గతంలో పూర్తయ్యేది. ఇప్పుడు తుపాను ప్రభావంతో గాలుల వల్ల పంట నేలకొరడంతో గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుందని పలువు రైతులు తెలిపారు. దీంతో రూ.5 వేలు నుంచి రూ.7 వేల వరకూ ఖర్చులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలతో ప్రైవేటుకు

ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోళ్లను ప్రారంభించింది. 293 కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నారు. ఇప్పటి వరకూ సుమారు 1.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. ప్రభుత్వం ఎ గ్రేడ్ రకానికి (75 కిలోలు) రూ.1,792, సాధారణ రకానికి రూ.1,777 మద్దతు ధర ప్రకటించి ఇస్తున్నారు. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని విక్రయించాలంటే రైతులు నానా తంటాలూ పడుతున్నారు. ప్రస్తుతం వాతావరణ నాలుగు రోజులుగా చల్లగా ఉంది. వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అవకాశం లేకుండా పోతోంది. ఈ తరుణంలో తప్పనిసరి పరిస్థితుల్లో పలువురు ప్రైవేట్ వ్యక్తులకే అమ్మకాలు సాగిస్తున్నారు. కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో ధాన్యం విక్రయాలపై రైతులను ప్రశ్నించగా యంత్రాలతో కోసిన వెంటనే అయితే 75 కిలోల బస్తాను రూ.1300కి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఒకటి నుంచి రెండు రోజులు ఆరబెడితే రూ.1500కి ప్రైవేటు వాళ్లకే అమ్మకాలు సాగిస్తున్నామని పలువురు రైతులు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా తెలిపారు.

దళారులకే అమ్ముకుంటున్నాం

నాలుగు ఎకరాలను కౌలుకి సాగు చేశాను. ఎకరాకు 30 నుంచి 35 వస్తాయని ఆశించాను. కేవలం 25 బస్తాలే దిగుబడి వచ్చింది. యంత్రం ద్వారా కోసిన పంటను ప్రైవేటు వ్యాపారులకు 75 కిలోలకు రూ.1200 కి విక్రయించాను. పొలం గల రైతు తప్ప మేము ఈ-పంటలో నమోదు కాలేదు. దీంతో కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మాలంటే ఇబ్బందులు పడుతున్నాం.

- రెడ్డి వీరబాబు, రైతు,చీడిగ, కాకినాడ రూరల్.

కష్టార్జితం కూడా రాలేదు

15 ఎకరాలు కౌలుకి సాగు చేశాను. ఎకరానికి రూ.30 వేల పైనే పెట్టుబడి పెట్టాను. 25 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది. గాలికి పడిపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. కౌలు రైతులకు ఈ పంటలు నమోదుకు అవకాశం లేకపోవడంతో 75 కిలోలు బస్తాను రూ.1500కు విక్రయించాల్సి వచ్చింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- కమ్మిల వీరబాబు, రైతు, గొల్లప్రోలు.

దిగుబడి తగ్గిపోయింది

మొన్న తుపాను వల్ల ఎకరాకు 30 బస్తాల దిగుబడి వస్తుందనుకుంటే కేవలం 25 బస్తాలే వచ్చింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు అమ్ముకోవాలంటే నిబంధనలు అడ్డంకిగా ఉన్నాయి. అందువల్ల ప్రైవేటు వ్యాపారికి రూ.1200కే అమ్ముకునేందుకు సిద్ధంగా ఉన్నాను.

- ఆదినారాయణ, రైతు, కాకినాడ రూరల్.

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

విశాఖపట్నంలో సిఐటియు 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద పోస్టర్‌ను మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ శుక్రవారం ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖపట్నం కేంద్రంగా సిఐటియు జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈ 18వ మహాసభ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నో ప్లాస్టిక్ నినాదంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే పర్యావరణ అనుకూల క్లాత్ బ్యానర్లు మాత్రమే ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత, స్కీమ్ వర్కర్ల సమస్యలపై, కనీస వేతనం రూ.26 వేల సాధించేందుకు, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల పని భద్రత అంశాలపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, ప్రజలను, కార్మికులను, రైతులను సమీకరించి దేశవ్యాప్త ఐక్య పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 21 వేల కార్మిక కుటుంబాలను నేరుగా కలిసి ఈ మహాసభల ప్రాముఖ్యతను వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, శ్రీనివాస్, శేఖర్, భారతీ ప్రియ, మనఉరు మన భాద్యత మేడిశెట్టి రాంబాబు, అంగన్వాడి సంఘం నాయకులు జ్యోతి, రమణమ్మ, వెంకటలక్ష్మి, జిజిహెచ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

104 ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-కాకినాడ

104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్ల రాంబాబుకి 104 నిర్వహణా సంస్థ భవ్య యాజమాన్యం చట్ట వ్యతిరేకంగా ఇచ్చిన షోకాజ్ నోటీస్‌ను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద 104 ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్ఓ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ మాట్లాడారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పిఠాపురం మండలం మల్లం పిహెచ్‌సి పరిధిలోని 104 వాహనంలో గత ఆరేళ్ల నుంచి ఎటువంటి ఆరోపణలూ లేకుండా సక్రమంగా విధులు నిర్వహిస్తున్న రాంబాబుకు భవ్య యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా షోకాజ్ నోటీసు ఇవ్వడం అన్ ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ మాత్రమే కాక కార్మిక చట్టాలకు విరుద్ధమన్నారు. గత 104 ఆపరేటర్ అరబిందో చెల్లించే వేతనం కన్నా భవ్య ఆపరేటర్ వచ్చాక వేతనాలు తగ్గించి ఇవ్వడం వేతన చట్టానికి విరుద్ధమని తక్షణం తగ్గించిన వేతనాలు బకాయిలు సహా ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. 104 వాహనాలు పూర్తిగా తిరగక పోయినా భవ్య యాజమాన్యం అన్ని వాహనాలు తిరుగుతున్నట్లు చూపించి ప్రభుత్వ నిధులు దోచుకుంటోందన్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన భవ్య అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రతన్ రాజు, చికట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డిఎం, హెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

పిటిఎంలో ప్రచారం తగదు

ప్రజాశక్తి-కాకినాడ

మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌ను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లోవరాజు, సూరిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశాలు విద్యార్థుల సమస్యలు, విద్యారంగ అభివృద్ధిని చర్చించే వేదికగా ఉండాలి కానీ రాజకీయ వేదికలా ఉండకూడదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఈ వేదికను వారి రాజకీయ వేదికగా ఉపయోగించుకోవడాన్ని తప్పుబట్టారు. ఒకవైపు విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదని సర్క్యులర్ రిలీజ్ చేసిన కూటమి ప్రభుత్వం ఇంకో వైపు నేరుగా పాఠశాలల టీచర్స్ పేరెంట్స్ సమావేశాలకు పార్టీ కార్యకర్తలని పంపించి రాజకీయ ప్రసంగాలను ఇప్పించడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి లోకేష్ ఒకవైపు విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలొద్దు, కార్యకలాపాలు వద్దు జెండాలు వద్దని చెప్పూనే వారి పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించడం దుర్మార్గమైన చర్య అన్నారు.

6న స్టడీ సర్కిల్

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 6న సాయంత్రం 6 గంటలకు కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కన్వీనర్ ఎన్.గోవిందరాజులు ఒక ప్రకటనలో కోరారు. భారత రాజ్యాంగం-అంబేద్కర్ కృషి- సెక్యులరిజం ప్రాధాన్యత అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో మాజీ ఎంఎల్‌సి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్.లక్ష్మణరావు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

కార్టూ'నిజం'



యూరియా వాడకాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

రైతాంగం ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని క్రమక్రమంగా తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ అన్నారు. పి.మల్లవరంలో పొలంబడి ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పంజాబ్‌లో గోధుమల పంటలో అధిక దిగుబడి సాధించడానికి విపరీతంగా ఎరువులు, పురుగు మందులు వాడారని, ఆహారం విషతుల్యమై ఆ రాష్ట్రంలో క్యాన్సర్ రోగులు అధికమవుతున్నారని తెలిపారు. ఆ పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందని, యూరియా అధికంగా వాడడం వల్ల ఈ అనర్థాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అందుకే రైతాంగం యూరియా కావాలని పదేపదే అడగడం వల్ల సరఫరా చేయక తప్పలేదన్నారు. వ్యవసాయంలో పెట్టుబడులు పెరగడం వల్ల కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, పెట్టుబడులు తగ్గించేందుకు వ్యవసాయంలో మెలకువలు పాటించాలన్నారు. వ్యవసాయం ప్రారంభ దశలో నెల రోజుల వరకూ రసాయన మందులు పిచికారీ చేయకుండా ఉంటే మిత్ర పురుగులు అభివద్ధి చెంది పంటను రక్షిస్తాయని తెలిపారు. సాంకేతికత ఉపయోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. నీటి యాజమాన్యం సక్రమంగా పాటిస్తే వ్యవసాయంలో దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు ధూళిపూడి వెంకటరమణ, సర్పంచ్ పంపన రామకృష్ణ, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, ఉంగరాల వెంకటేశ్వరరావు, గుత్తుల వెంకటరమణ, విళ్ల సత్యనారాయణ, దడాల సత్తికొండ, నాగార్జున, చంటి, కిట్ట, పాపారావు వ్యవసాయ సిబ్బంది నోవా, గౌతమి, అజయ్, ప్రియాంక, తేజేశ్వరి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ముగింపు సభలో మాట్లాడుతున్న విజయ్ కుమార్

వినతిపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

లైబ్రరీ ఉద్యోగులకు ప్రమోషన్స్ కల్పించాలి

ప్రజాశక్తి-కాకినాడ

గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్స్ కల్పించాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జివిఆర్ఎస్‌హెచ్‌కె.వర్మ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకట్రావుకు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను సంఘంలో చేర్చుకోవడానికి తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు రేపాక వెంకటరావు, ప్రధాన కార్యదర్శి డొక్కా రాజు, గౌరవాధ్యక్షుడు సలాది సాయి సత్యనారాయణ, మీడియా ప్రతినిధి ములంపాక శ్రీనివాసరావు, కోశాధికారి జివిబిఎన్.త్రినాథ్, ఉపాధ్యక్షుడు కె.కిషోర్, కె.శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సలాది రాజు, సంఘ సభ్యులు కె.పద్మజ, బి.రత్నమణి, బి.నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

తెరచుకున్న చేయూత మహిళా మార్ట్

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

22 రోజులుగా మూతపడిన చేయూత మహిళా మార్ట్ శుక్రవారం తెరుచుకుంది. ప్రజాశక్తిలో మూతపడిన మహిళా మార్ట్, సంఘం సభ్యుల సొమ్ము స్వాహా..? అనే కథనానికి జిల్లా అధికారులు స్పందించి మహిళా మార్ట్‌ను తెరిపించారు. మార్ట్ తెరిచినప్పటికీ విద్యుత్ దీపాలు, సేల్స్ గర్ల్స్ లేకపోవడం, మార్ట్‌లో సామాగ్రి సక్రమంగా లేకపోవడంతో తెరిచినా ఫలితం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. ప్రారంభోత్సవంలో సరుకులతో కళకళలాడుతూ ఉన్న మార్ట్‌లో ఇప్పుడు సుమారు రూ.6 లక్షల సామగ్రి మాత్రమే ఉందని తెలుస్తోంది.

తెరుచుకున్న మహిళా మార్ట్

పిటిఎంలతో విద్యార్థుల అభివృద్ధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎంలు విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి దోహదపడతాయని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. శుక్రవారం జిల్లావ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్స్ నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ పట్టణంలోని శ్రీనగర్ బాలికల మున్సిపల్ పాఠశాలలో మెగా పిటిఎంకు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అకస్మాత్తుగా హాజరై సమావేశాల తీరును పరిశీలించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని పటిష్టం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడోసారి ఈ సమావేశాలు నిర్వహిస్తోందన్నారు. పేర్రాజుపేట పాఠశాలలో ఎంఎల్‌సి పి.రాజశేఖర్, డిఇఒ పిల్లి రమేష్ పాల్గొన్నారు. చర్చ్ స్క్వేర్‌లో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ పాల్గొన్నారు.

గొల్లప్రోలు మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, ఓదూరి కిషోర్, మాజీ ఎంఎల్ఎ పెండం దొరబాబు పాల్గొని మాట్లాడారు. ఎంఇఒలు వెన్న శ్రీనివాస్, బి.శివప్రసాద్, గుండ్ర సుబ్బారావు, హెచ్ఎం సిహెచ్.సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

తాళ్లరేవు బొడ్డు చినవెంకటాయపాలెం హైస్కూల్లో హెచ్ఎం సాయిప్రసాద్ అధ్యక్షతన, పి.మల్లవరం హైస్కూల్లో హెచ్ఎం వీరబాబు అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకట సత్యనారాయణ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు.

కరప జెడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో ఎంఎల్ఎ పంతం నానాజీ పాల్గొన్నారు. తొలుత స్కూలు ప్రాంగణంలో మొక్క నాటి భవిత కేంద్రంలో ఉన్న ప్రత్యేక అవసరాలుగల పిల్లల ప్రతిభకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రాంగణంలో బోర్ వేసేందుకు శంకుస్థాపన చేశారు. ఎంఇఒలు బికె.కృష్ణవేణి, ఎస్.సత్యనారాయణ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కడలి ఈశ్వరి, చప్పిడి వెంకటేశ్వరరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా, భోగిరెడ్డి కొండబాబు, ముద్రగడ రమేష్, గొల్లపల్లి చంద్రశేఖర్, భోగిరెడ్డి గంగాధర్, సైనవరపు భవాని శంకర్, దూడల నారాయుడు వెలుగుబంట్ల సూరిబాబు, నల్లే ప్రసన్నకుమార్, యాళ్ల సత్యనారాయణ, మెండు గోవిందు పాల్గొన్నారు.

రౌతులపూడి పాఠశాలలో ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడారు. ములగపూడి పాఠశాలలో ఎంపిడిఒ శివరామకృష్ణయ్య పాల్గొన్నారు. బలరామపురం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్థానిక యువత సహకారంతో సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి సభ్యుడు సోమరౌతు రవి, సొసైటీ అధ్యక్షుడు పైల పైడ్రాజు, పాఠశాల చైర్మన్ యాగదాసు అర్జున్‌రావు అందజేశారు.

కాకినాడ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో సమావేశాల్లో ఎంఎల్ఎ నెహ్రూ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పూర్ణిమ, ఎంఇఒ స్వామి, హెచ్ఎం టివిఎస్.రంగారావు, కొత్త కొండబాబు, ఎస్‌విఎస్.అప్పలరాజు, పాండ్రంకి రాంబాబు పాల్గొన్నారు.

పెద్దాపురం పద్మనాభ కాలనీ పాఠశాలలో హెచ్ఎం డిజె.రవీంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్‌డిఒ కె.శ్రీరమణి ప్రసంగించారు. డివైఇఒ ప్రభాకర శర్మ, ఎస్ఎంసి చైర్మన్ పద్మజారాణి, వైస్ చైర్మన్ ఉల్లి ప్రకాష్, పి.సాయి రోహిణి పాల్గొన్నారు.

సామర్లకోట పిఎంశ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్, జెడ్‌పి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హుస్సేన్‌పురం రెండు పాఠశాలల్లో, అచ్చంపేట పాఠశాల తదితర అన్ని స్కూళ్లలో సమావేశాలు నిర్వహించారు. విద్యాశాఖ అధికారి షరీఫ్, ఎంఇఒలే పి.పుల్లయ్య, వై.శివరామ కృష్ణయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ పాల్గొన్నారు. బచ్చు పాఠశాలలో హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పాల్గొన్నారు. సిడిపిఓఓ ఉష, భీమేశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్, లయన్స్ క్లబ్ చైర్మన్ అమలకంటి శ్రీనివాసరావు, ఎస్ఎంసి చైర్మన్ అక్కిన చక్రధర్ పాల్గొన్నారు.

జగ్గంపేట సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

కరపలో సైకిల్స్ పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ నానాజీ

సామర్లకోటలో పిటిఎం ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

నేరాలు ఘోరాలు

7 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో ఒక మహిళ నుంచి ఏడు కేజీల గంజాయిని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు. తమకు అందిన సమాచారం మేరకు పురుషోత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఒక మహిళను గుర్తించి ఆమె వద్ద నుంచి ఏడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. మహిళ మహారాష్ట్రకు చెందినదిగా గుర్తించామన్నారు. పురుషోత్త పట్నంలో అనుమానాస్పదంగా సంచరించడంతో స్థానికులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారన్నారు. ఈ మేరకు పోలీసులు, విఆర్ఒలు పోసిపో బాబూరావు, వెంకటేశ్వరరావు సమక్షంలో మహిళను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

భూ తగాదాలో వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

భూమి తగాదా నేపథ్యంలో వ్యక్తిపై ఇరువురు దాడి చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇవి.. సఖినేటిపల్లి మండలం గొందితనేలుకు చెందిన కనుమూరి సాయి రాజు, సోదరుడు లక్ష్మీనరసింహరాజు, చెల్లెలు వరలక్ష్మిలకు తన తండ్రి సత్యనారాయణ రాజు ద్వారా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తాలూకా 51 సెంట్ల భూమి సంక్రమించింది. ఈ భూమి కోసం కొంతకాలంగా వివాదం జరుగుతోంది. తన తండ్రి మరణం తర్వాత నుంచి స్వామివారికి ఆస్తి పన్ను తానే కడుతున్నానని సాయిరాజు తెలిపారు. అయితే 2022 నుంచి ఈ ఆస్తిని తమ చెల్లెలు వరలక్ష్మి భర్త అల్లూరి బాలకృష్ణంరాజు అక్రమంగా బదలాయించుకున్నారని అన్నారు. దీనిపై ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. తమ తండ్రి ద్వారా సంక్రమించిన భూమి వద్ద గురువారం శుభ్రం చేసేందుకు వెళ్లగా బాలకృష్ణంరాజు అనుచరులైన అల్లూరి సీతారామరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు దాడి చేసి గాయపరిచారని సాయిరాజు తెలిపారు. చేతికి బలమైన గాయం కావడంతో రాజోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సాయిరాజు చికిత్స పొందుతున్నారు. దీనిపై మెడికో లీగల్ కేసుగా పోలీసులు కేసు నమోదు చేశారు.

గోదావరిలో వృద్ధుని మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గౌతమి గోదావరి నదిలో ఒక వృద్ధుడు పడి మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేశారు వారి వివరాలు ప్రకారం. మండలంలోని పులిదిండి గ్రామానికి చెందిన వల్లి సత్య నారాయణ (60) గత నెల 27న ఇంట్లో నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లాడు. సాయంత్రం అయినప్పటికీ ఇంటికి అతను తిరిగి రాలేదు. దీంతో అతని కోసం కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పట్లో సత్యనారాయణపై మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండలంలోని పేరవరం గ్రామం వద్ద గౌతమి గోదావరి నదిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

వ్యక్తి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

మండలంలోని వాకతిప్ప గ్రామ శివారులో గురువారం రాత్రి మృతదేహం లభ్యమయ్యింది. ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. శుక్రవారం అంగర పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బుధవారం రాత్రి వాకతిప్ప గ్రామ శివారులో గడ్డివాము వద్ద గుర్తు తెలియని పురుషుని మృతదేహం ఉన్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు. దీనిపై పక్క మండలాలకు సమాచారం ఇవ్వగా రామచంద్రపురం గ్రామానికి చెందిన గుబ్బల రమణ(59)గా గుర్తించారు. మృతుడు రామచంద్రాపురం మోడరన్ కాలేజీ నందు బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు కోరుమిల్లి గ్రామంలో పెట్టి దానిలో పడుకునేవాడన్నారు. గత 27వ తేదీ నుంచి అతను కనపడకపోవడం, చుట్టుపక్కల గాలించినా అతని ఆచూకీ తెలియలేదు. గురువారం రాత్రి గ్రామ శివారులోని డి.మణికంఠ పొలం గడ్డివాము దగ్గర మృత దేహాన్ని గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రమణ మృతదేహాన్ని అతని బావమరిది గుత్తుల శ్యామ్ గుర్తించాడు. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీష్‌కుమార్ తెలిపారు. శవపంచినామా నిమిత్తం మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

వసతి గృహాలను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఆర్‌డిఒ కె.శ్రీరమణి శుక్రవారం తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మితో కలిసి వసతి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మండల పరిధిలోని దివిలి, చంద్రమాంపల్లిలో ఉన్న బిసి వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్, బిసి వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, గిరిజన వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ గర్ల్ హాస్టల్, గిరిజన పోస్ట్ మెట్రిక్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారికి అందజేస్తున్న ఆహారం, నీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రత, వారికి అవసరమైన సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్స్ సంక్షేమ అధికారులు, సిబ్బందితో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమగ్రంగా అందుబాటులో ఉంచాలన్నారు. ఇంకా మెరుగైన సౌకర్యాలు, సదుపాయాల కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆర్‌బి.పట్నంలో శుక్రవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఆనందబాబు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. బేతేలు ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో డాక్టర్ ఆనంద్ బాబు, గ్లోరీ ఆనంద్ కేర్ ఫర్ నీడ్ సొసైటీ తరఫున పేదలకు వస్త్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో గానుగుల రాణి, గానుగుల రమ్య పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి, పెద్దాపురం

సిడిపిఒ దుర్గాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం యు.కొత్తపల్లి జెడ్‌పి పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జనసేన ఇన్‌ఛార్జి జ్యోతుల శ్రీనివాస్, ఐసిడిఎస్ పీడీ సిహెచ్.లక్ష్మి, వైద్యాధికారి సుష్మ, ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు. పీడీ లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుంచి 16 మార్చి 2025 వరకూ నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహాలపై చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేసిసమాచారం ఇవ్వాలన్నారు. ఎంఇఒ బి.వేణుగోపాల్, బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, వీరలక్ష్మి, సారమ్మ, మానసాదేవి, హెచ్ఎం అన్నపూర్ణ, చంద్రిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

పెద్దాపురం సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ ఆరెళ్ల వీర్రాఘవ అన్నారు. శుక్రవారం స్థానిక 1వ వార్డు పరిధిలోని వివేకానంద మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్లో బాల్య వివాహాల నిరోధంపై హెచ్ఎం రాజశేఖరం అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. హెచ్ఎం రాజశేఖరం, అంగన్‌వాడీలు తులసి, జయ, స్నేహలత, హేమలత పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకానికి కాకినాడకు చెందిన దాతలు, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహకులు గెడ్డమనుగు లలిత ప్రసాద్, గెడ్డమనుగు బాల సత్య శివశ్రీ, కాంటూరి శ్యామలరావు రూ.లక్ష విరాళం అందజేశారు. శుక్రవారం వారు ఆలయంలో ఈ విరాళాన్ని ఆలయ అధికారి బళ్ల నీలకంఠంకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారి దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఎస్‌కెటి 5: దాత ను సత్కరిస్తున్న దశ్యం

1,396 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయం వద్ద శంకర్ నేత్రాలయ, ఎర్నేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం ముగిసింది. ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్ (బాబు) అధ్యక్షతన నిర్వహించిన సభలో డాక్టర్ శివ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరంలో 1,396 మందికంటి పరీక్షలు చేయించుకోగార, 457 మందికి కళ్లజోళ్లు ఇచ్చామని, 90 మందికి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్, కంచర్ల సుష్మా మోహిని, మందపల్లి భాను వెంకట పద్మ, గొల్తి సత్యనారాయణ, తాతపూడి సత్య అరుణ్ వంశీ పాల్గొన్నారు.

పాఠశాల వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థుల భద్రతే లక్ష్యంగా విద్యార్థులను పాఠశాలలకు తరలించే వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు సామర్లకోట సిఐ ఎ.కృష్ణ భగవాన్ అన్నారు. సామర్లకోట, ప్రత్తిపాడు సెంటర్లో స్కూలు ఆటోలు, వ్యాన్‌లతో పాటు ఇతర వాహనాలను శుక్రవారం సిఐ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అధిక మంది విద్యార్థులతో వెళుతున్న ఆటోలను గుర్తించి డ్రైవర్లకు సిఐ కౌన్సిలింగ్ చేశారు. విద్యార్థులను పంపించే తల్లిదండ్రులు కూడా రద్దీగా ఉన్న ఆటోల్లో వారి పిల్లలను ఎక్కించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మహిళలు జీవనోపాధి మెరుగు పర్చుకోవాలి

ప్రజాశక్తి -తాళ్లరేవు

మహిళా సమాఖ్యలు సంఘటితంగా కృషి చేస్తే మహిళల జీవనోపాధి మెరుగు పడుపడుతుందని అసిస్టెంట్ కలెక్టర్ మనీషా సూచించారు. బొడ్డు చినవెంకటాయపాలెంలో గోదావరి మహా సమాఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. సంఘాల్లోని పొదుపును ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావడానికి చిరు వ్యాపారాలను ప్రారంభించాలని తెలిపారు. సమాఖ్య నుంచి పొందిన రుణాల చెల్లింపులపై సమీక్ష నిర్వహించారు. నూరు శాతం రుణాలు చెల్లించి సమాఖ్య అభివద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు పి.వెంకటలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ జి.శ్రీనివాస్, డిపిఎంలు రాయి పరమేశ్వర్, బాబూరావు, భరత్, ఎపిఎం ఎవికె.శైలేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ నెహ్రూ

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా దర్బార్ ఏర్పాటు చేసిందని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పింఛన్లు, పాఠశాల సమస్యలపై అర్జీలు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, ఎంపిపి చలగల దొరబాబు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్. అడబాల ఆంజనేయులు, సుంకవల్లి రమేష్, ఎంపిడిఒ సత్యారెడ్డి, తహశీల్దారు శ్రీనివాస్, ఎఒ చంద్రరావు, ఎంఇఒ కెహెచ్.నాయక్ పాల్గొన్నారు.

సింగరంపాలెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సింగరంపాలెంలో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ శుక్రవారం ప్రారంభించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు శుద్ధి చేసిన మంచినీళ్లు అందించేందుకు ఈ ప్లాంట్ ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, ఎస్‌విఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొల్లంరెడ్డి రామకృష్ణ, సింగలూరి రామ్ దీప్, అక్కిన సుదర్శనరావు, ఎంపిడిఒ హరికృష్ణ సత్యారెడ్డి, అక్కిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంపై స్పందించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి -కరప

కరప గ్రామంలోని రైతులు సహపురం మురుగు కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరడంతో ఎంఎల్ఎ పంతం నానాజీ సానుకూలంగా స్పందించారని రైతులు తెలిపారు. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన ఎంఎల్ఎను వారు కరపలో కలిసి సమస్యలను వివరించారు. దీనిపైన ఆయన ఆత్మ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్‌ను కాల్వ వద్దకు వెళ్లి పరిశీలించి రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడపా శ్రీనివాస్, గొర్రెల కామేశ్వరరావు, పేకేటి దుర్గాప్రసాద్, పేకేటి చక్రం, రెడ్డి వెంకట్రావు, కరెడ్ల చిలకమ్మ, పి.చక్రం పాల్గొన్నారు.

వైసిపి అన్నవరం అధ్యక్షునిగా శ్రీనివాస్

ప్రజాశక్తి-శంఖవరం

వైసిపి అన్నవరం పట్టణ అధ్యక్షునిగా ఆశిన శ్రీనివాస్‌ను పార్టీ ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి ముద్రగడ గిరిబాబు ఖరారు చేశారు. శ్రీనివాసు పార్టీ ఆవిర్భావం నుంచీ పని చేశారు. ప్రస్తుతం పంచాయతీ పాలకమండలి సభ్యునిగా ఉన్నారు. ముద్రగడ గిరిబాబు తన పేరును ఖరారు చేసినందుకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రథమ చికిత్స కిట్లు అందజేత

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ఆర్‌టిసి డిపోలోని అన్ని బస్సులకు అవసరమైన 165 ప్రథమ చికిత్స కిట్లను రంగా డిజిటల్స్ అధినేత పి.రంగా శుక్రవారం డిపో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ టి.బాలకృష్ణ, పిఆర్ఒ సిహెచ్. వెంకటరాజు పాల్గొన్నారు. ప్రథమ చికిత్స కిట్ల అందజేతతో ప్రయాణికుల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యం మరింతగా పెరుగుతుందని అధికారులు తెలిపారు.

మున్సిపల్ డిఇఇగా రాజారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ డిఇఇగా కె.రాజారావు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు డిఇఇగా విధులు నిర్వహించిన ప్రకాశరావు గత నెల 30న ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో రాజారావు బదిలీపై వచ్చారు.

మహిళా మార్టు నిధులు మాయం..?

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

ఉప్పాడ వెలుగు మహిళా మార్టుకు కొత్తపల్లి, ఉప్పాడ మహిళా సమాఖ్యల నుంచి రూ.20 లక్షలను పెట్టుబడగా కేటాయించారు. ఈ సొమ్ము ఏమైందని ఆ సంఘాల్లో ఆందోళన నెలకొంది. సామాజిక పెట్టుబడి కింద అసలు అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో తొలిసారిగా వెలుగు మహిళా మార్ట్ ప్రారంభించారు. సంఘ సభ్యుల నుంచి రూ.44 లక్షలు పెట్టుబడి, కొత్తపల్లి, ఉప్పాడ సమాఖ్యల నుంచి మరో రూ.20 లక్షలు పెట్టుబడి పెట్టారు. గడిచిన 36 నెలల్లో సుమారు రూ.7 లక్షలు వడ్డీ అయినట్టు తెలుస్తోంది. నేటికీ ఒక్క రూపాయి కూడా సమాఖ్యలకు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. మార్ట్‌లో అమ్మకాలు లేక సేల్స్ గర్ల్స్‌కి జీతాలు లేక మార్ట్ సక్రమంగా తెరవలేని పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి మార్ట్ యొక్క లావాదేవీల నిగ్గు తేల్చాలని సంఘాలతో పాటు, ప్రజలు కోరుతున్నారు.

ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

వివిధ సేవల కోసం సచివాలయాలను సందర్శించే ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతతో వ్యవహరించాలని ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వివి.సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన మెహర్ నగర్‌లోని 44వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు సిబ్బంది శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సచివాలయం పరిధిలో ఆరోగ్య పరిస్థితులు, సీజనల్ వ్యాధులు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్

రుణాలు వద్దంటూ టిడ్కో వాసుల వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో 1,056 ప్లాట్లకు సంబంధించి తమకు ప్రైవేటు రుణాలు వద్దంటూ మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యను శుక్రవారం లబ్ధిదారులు చుట్టుముట్టారు. తమకు ప్రైవేట్ ఫైనాన్స్ వద్దని, ప్రైవేట్ ఫైనాన్స్ వారికి అప్పగించడం వల్ల వారి వద్ద రుణాలు తీసుకోవడానికి తమకు అంగీకారం లేదని తెలిపారు. 10 ఏళ్ల క్రితం నిర్మించిన ప్లాట్లు ఇటీవల ఇవ్వడంతో తమకు కనీస సౌకర్యాలు లేవని స్లాబ్ లీకేజీలు అవుతున్నాయని, కనీస సదుపాయాలు లేవని కిటికీలు కరెంట్ లేవని, రుణాలు రద్దు చేయాలని కోరారు. దీనిపైకమిషనర్ శ్రీవిద్యను మాట్లాడుతూ ప్రస్తుతం 350 ప్లాట్ల సంబంధించి రుణాలు మంజూరు కాలేదని, ఆ ప్లాట్లు అన్ని ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మంజుల, మెప్మా ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయిభూపాలపట్నం జెడ్‌పి స్కూల్లో క్రాఫ్ట్, క్రమశిక్షణ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు పంపిణీ చేశారు. హెచ్ఎం ఎంఎస్‌సి మూర్తి, విద్యా కమిటీ చైర్మన్ మన్యం చిన్న, జనసేన నాయకులు నల్లల నాగేంద్రబాబు, నల్లల శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని పెద్దనాపల్లిలో ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పెద్దనాపల్లి-చిన్నంపేట రహదారి, గ్రామపంచాయతీ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. మినీ వాటర్ ట్యాంక్, సిసి రోడ్లను ప్రారంభించారు. ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, జ్యోతుల పెదబాబు, పెంటకోట మోహన్, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ దివ్య

110 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కరప

కరప మండలం గురజానాపల్లిలో ప్రభుత్వ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ దివ్య తెలిపారు. పల్లపు వీధి గంటల గుడి వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి, సుగర్ పరీక్షలు ఉచితంగా చేశారు. వివిధ వ్యాధులకు సంబంధించి 110 మంది రోగులు శిబిరానికి రావడంతో సాయంత్రం వరకూ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించినట్లు దివ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, వైద్య సిబ్బంది ఎన్ఎస్.కృష్ణమూర్తి, ఎ.బాబ్జి, పి.లోవరాజు పాల్గొన్నారు.

ఇర్రిపాకలో వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని ఇర్రిపాకలో వైసిపి శ్రేణులు శుక్రవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిర్రి దేవి వీరబాబు, భూమాడి గణపతిరావు, మండల కార్యదర్శి తిర్రి రాజా, కాపవరం ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్‌డిఒ కె.శ్రీరమణి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా వివరాలు, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల చేర్పులు, మార్పులు, ఓటర్ల తొలగింపు, సవరణలపై చర్చించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 అంశాలు, 1200 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు, మండలాల వారీగా వచ్చిన క్రైములు, అభ్యంతరాలపై వివరించారు. ఈ సమావేశంలో పెద్దాపురం తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, సామర్లకోట తహశీల్దారు చంద్రశేఖర్ రెడ్డి, ఎలక్షన్ డిటి లక్ష్మీకుమారి, సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, మండల కార్యదర్శి డి.క్రాంతి కుమార్, సిరపరపు శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు రంధి సత్యనారాయణ, మండల అధ్యక్షులు మొయిళ్ల కృష్ణమూర్తి, జనసేన పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

కాలుష్య కారక పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కల్పించాలని జాతీయ సామాజిక న్యాయ పోరాట సమితి డిమాండ్ చేసింది. శుక్రవారం పెద్దాపురంలో సమితి జిల్లా అధ్యక్షుడు సంకు దావీదు రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డి కామరాజు మాట్లాడారు. కాలుష్య కారక పరిశ్రమల్లో యాజమాన్యాలు కార్మికులకు ప్రమాదం జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ఇప్పటికే పరిశ్రమలను ప్రోత్సహించే పేరుతో కార్మికుల హక్కులన్నీ కాలరాస్తున్నారని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు యాజమాన్యాలను వెనకేసుకురావడం తప్ప ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు శూన్యం అన్నారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సమితి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఘనంగా స్వచ్ఛంద సేవకుల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మైభారత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌టిటిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే స్వచ్ఛంద సేవ చేయడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ సిబి ఐటిఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, ఎస్‌టిపిపి కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.రత్నప్రభ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణంరాజు, మన్నే కిరణ్ పాల్గొన్నారు.

ప్రతి రేషన్ కార్డుకూ రూ.3 వేల సాయం

ప్రజాశక్తి - యానాం

మొంథా తుపాను, భారీ వర్షాల కారణంగా నష్టపోయిన యానాం ప్రజలకు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుకు రూ.3 వేల ఆర్థిక సాయం మంజూరు చేసిందని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం మీడియాకి తెలిపారు. మొత్తం 15,497వేల కార్డులకు రూ.4 కోట్ల 64 లక్షల 91 వేలు జమ చేయనున్నారన్నారు. ఈ సందర్భంగా సిఎం రంగసామి, లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాషనాథన్, చీఫ్ సెక్రటరీ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన శ్రీ వేద స్కూల్ విద్యార్థులు

సైన్స్ ఎగ్జిబిషన్‌లో 'శ్రీవేద'కు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - యానాం

విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక పిఎంశ్రీ రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మూడు రోజులపాటు నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో యానాం గోపాల్ నగర్‌లోని శ్రీవేద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రెండు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని స్కూల్ చైర్మన్ గుత్తుల గోవింద జయరామారావు తెలిపారు. ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు నైపుణ్యతలు పెంచడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. కాళ్ల బానుతేజ, వేగిరాజు త్రిశాంత్ వర్మను చైర్మన్ రామారావు, స్కూల్ డైరెక్టర్లు అర్జున్, నీతు అభినందించారు.

వినతిపత్రం అందజేస్తున్న సత్యభాస్కర్ శామ్యూల్, ఇతరులు

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో ఉన్న రైతుల సమస్యల పరిష్కరించాలని యానాం ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాజేటి సత్య భాస్కర్ బృందం అగ్రికల్చర్ ఆఫీసర్ జోగి రాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్య భాస్కర్ మాట్లాడుతూ యానాంలో పంటలు కొనడానికి రైస్ మిల్లర్స్ ముందుకు రావడం లేదని, కనుక సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఇప్పటివరకు రైతులకు ట్రాక్టర్లు అందజేయలేదన్నారు. కోన వెంకట్రావు, ఈలప్రోలు విష్ణువర్ధన్ రావు, మల్లాడి శామ్యూల్, కొండమూరి భాస్కరరావు, మాజేటి కృష్ణమూర్తి, ప్రసాదరాజు, మట్టా సురేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, CHITTURI SUJATHA, W/o. Venkata Narayana Chitturi, R/o. D.No.2-151, Nadupalli, Peravalli Mandal, East Godavari Dist., A.P. I have changed my name from CHITTURI SUJATA (Old Name) to CHITTURI SUJATHA (New Name) hence after called as CHITTURI SUJATHA for all purposes.

CHANGE OF NAME

I, VEGISETTI SUBRAMANYAM, S/o. Satyanarayana, R/o. D.No.2/20, Thokada Rajanagaram Mandal, East Godavari Dist., A.P. I have changed my name from VEGISETTY SUBRAMANYAM (Old Name) to VEGISETTI SUBRAMANYAM (New Name) hence after called as VEGISETTI SUBRAMANYAM for all purposes.

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 715/2024

Between:-
Karibandi Venkateswarao ...Platintiff
And
D1. Palukuri Srinivasa Rao, S/o. Suryanarayana, Hindu, aged 55 years, D.No.104-7-485, Adarsa Nagar, Hukumpeta, Rajamahendravaram, East Godavari District.
D2. Palukuri Seetha Mahalakshmi, W/o. Palukuri Srinivasa Rao, Hindu, aged 45 years, D.No.104-7-485, Adarsa Nagar, Hukumpeta, Rajamahendravaram, East Godavari District. ...1,2 Deffendants

పై నంబరు దావాలో 1,2 డిఫెండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.16-12-2025** సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
అవధానుల సుబ్బారావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
5-12-2025 సెల్.9440749548

మహారాజశ్రీ కొవ్వూరు PRINCIPAL సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు
I.A.181/2024, I.A.182/2024, I.A.183/2024 in O.S.No.218/2016

Between:-
ముళ్లపూడి కేశవరావు ...పిటిషనరు/వాది
మరియు
చుండ్రు కృష్ణమూర్తి(డైడ్) Propose lrs ...రెస్పాండెంట్/ప్రతివాది
2. చుండ్రు అనూరాధ
3. చుండ్రు వినయ్ కుమార్
4. చుండ్రు కళ్యాణి
To.
4. చుండ్రు కళ్యాణి D/o.(late) కృష్ణమూర్తి, డోర్‌నెం.2-222, రాపాక, H/o. రఘుదేవపురం, సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన చుండ్రు కృష్ణమూర్తి చనిపోయినందున అతని కుమార్తె అయిన మిమ్ములను వారసురాలిగా, 4వ ప్రతివాదిగా యాడ్ చేయించమని కోరుచూ I.A.182/2024 పిటిషనుయున్ను, మరియు సదరు వారసుల పిటిషను దాఖలు చేయుటలో జర్గిన 150 రోజుల ఆలశ్యమును Condone చేయించమని కోరుచూ, I.A.183/2024 పిటిషనున్నూ, మరియు వారసుల పిటిషనున్నూ ఆలస్యంగా దాఖలు చేసినందున కలిగిన Abatement Order ను Setaside చేయించమని కోరుచూ I.A.181/2024, పిటిషనును, దాఖలు చేసి, సదరు పిటిషనుల పయి మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినప్పటికిన్నీ మీరు తీసుకొనక Avade చేయుచున్నందున, యీ ప్రకటన ద్వారా తెలియచేయునదేమనగా మీకు పైన ఉదాహరించిన పిటిషనులలో ఎట్టి ఆక్షేపణలు వున్న యెడల మీరు **ది.12-12-2025**వ తేదీన ఉదయం **10.30ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యింధు మూలముగా మీకు తెలియజేయడమయినది.
యాగంటి చలపతి రావు
అడ్వకేటు, కొవ్వూరు
సెల్.9440480154

IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, RAJAHMUNDRY
E.P.No.4/2023, O.S.No. 191/2015

Between:-
V.Krishnaveni ...DHR
And
G.M.Sujatha & others ...JDR's
JDR1. Gollapalli Margaret Sujatha W/o. Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR2. Pothula Helda W/o. Antony David, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR3. Gollapalli Hepsiba D/o. Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR4. Gollapalli Henna Grace D/o.Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR5. Gollapalli Hananya Joy S/o. Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.

పై నంబరులో మీకు శ్రీ కోర్టువారు నోటీసు నిమిత్తం **ది.22-12-2025** తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు వాయిదా రోజు ఉదయం **10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.
Rajahmundry **C.H.V.Prasad**
3-12-2025 Advocate for DHR

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
EP No.17 of 2019 In AC No: 614 of 2015

Between:
Shriram Finance Limited, (Formely known as Shriram Transport Finance Co. Ltd.,) Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy, Amalapuram** ...D.Hr.
Vs
Mattaparthi Ramesh & another ...J.Drs
1st Jdr: Mattaparthi Ramesh, S/o. Ramarao, D.No.9-70/A, Vutaguntasavaram, Komarigiripatnam, Bendamurulanka, Allavaram (M), Dr.B.R.Ambedkar Konaseema District.
2nd Jdr: Pothuri Venkataraju, S/o.Satyanarayana Raju, D.No.4-47/1, Gandhi Statue Road, Pidaka Street, Ryali, Atreyapuram (M), Dr.B.R.Ambedkar Konaseema District.

The above named D Hr company has instituted the above ARB EP against you, and the same stands posted to **12-12-2025** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
G.V.V.S.N. Guptha,
Amalapuram Advocate, Amalapuram
Dt.24-11-2025 Cell: 98494 70531